# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.17-08-2022 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది. 08-08-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/141- ది.17-05-2022 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/142- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/143- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 45 డివిజన్ నందు గల భగత్ సింగ్ నగర్ లో గల బ్రహ్మయ్య కాలనీ నందు సిమెంట్ రోడ్ మరియు డ్రైన్స్ లో లెవెల్ నుండి ఎత్తు పెంచుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.58,15,000/-లు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.58,15,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| *Sl.No.* | *Name of the work* | *Estimate Amount in Lakhs* |
|---|---|---|
| 1 | 45 డివిజన్ నందు గల భగత్ సింగ్ నగర్ లో గల బ్రహ్మయ్య కాలనీ నందు సిమెంట్ రోడ్ మరియు డ్రైన్స్ లో లెవెల్ నుండి ఎత్తు పెంచుటకు గురించి.<br>రోడ్ పొడవు – 706.50 మీ.<br>డ్రెయిన్ పొడవు – 706.50 మీ. | 58.15 |
| | **మొత్తము** | **58.15** |

అంచనా విలువ రూ.58,15,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(E6-109668/2022)

4/144- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సర్వీస్ మేటర్సు కేసులు హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ కె. శ్రీధర్ మూర్తి, అడ్వకేట్ గారిని ఆంధ్ర రీజియన్ లోని మునిసిపాలిటీస్ మరియు మునిసిపల్ కార్పోరేషన్ లకు (నెల్లూరు మరియు విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ లు మినహా) స్టాండింగ్ కౌన్సెల్ గా మూడు (3) సంవత్సరముల కాలము నియమించుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్ టి. నెం.105 లా (జి) డిపార్టుమెంటు, తేది.04.05.2022ను జారీ చేసినారు.

స్టాండింగ్ కౌన్సెల్ గా ఛార్జ్ తీసుకొనిన నాటి నుండి మూడు (3) సంవత్సరములు లేక వారి సర్వీస్ రద్దు పరుచుట ఏది ముందు అయితే అప్పటి వరకు నియమించినారు. జి.ఓ.ఆర్ టి. నెం.17 లా (జి) డిపార్టుమెంటు, తేది.02.02.2022 ప్రకారము అడ్వకేట్ ఫీజులు చెల్లించవలసి యున్నది.

జి.ఓ.ఆర్ టి. నెం.105 లా (జి) డిపార్టుమెంటు, తేది.04.05.2022 గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(ఆర్ సి. ఎల్3-109372/2022)

5/145- విజయవాడ నగరపాలక సంస్థ 58వ డివిజన్ ఎం.బి.పి స్టేడియం నందు డాబా కొట్లు రోడ్డు ముఖద్వారము నుండి తూర్పు వైపు సుమారు 26.00 మీ X 8.80 మీ = 228.80 చ.మీ అనగా సుమారు 2462 చ.అ. విస్తీర్ణములో గల భవనము నందు గతములో ఇ-సేవ సెంటర్ తదుపరి, 21073254 సెంటర్ సచివాలయము నిర్వహించబడేది. సదరు భవనము యొక్క శ్లాబు పాడై విరిగిపడుచుండుటవలన అచ్చట గల సచివాలయము ప్రక్కకు మార్చబడినది. సదరు భవనమునకు క్రొత్త శ్లాబును నిర్మించవలసినదిగా గౌ. శ్రీమతి అవుతు శ్రీ శైలజా రెడ్డి, డిప్యూటీ మేయర్ గారు కోరియున్నారు.

పైన తెలుపబడిన భవనము యొక్క శ్లాబు, కాలమ్స్, బీమ్సు బీటలు వారి శిధిలమై మరమ్మత్తులకు పనికి వచ్చు అవకాశము లేదు. కావున ప్రమాదములు జరగకుండా సదరు భవనమును తొలగించవలసిన ఆవశ్యకత వున్నది.

పై కారణముల దృష్ట్యా ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా సదరు భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకుగాను మరియు రికార్డుల నుండి తొలగించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.

(Rc.E11-114000/2022)

**<u>శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు గారు మరియు YSRCP ఫ్లోర్ లీడర్ ప్రతిపాదనలు:</u>**

6/146- '5'వ సాధారణ ఎన్నికలలో నగరపాలక సంస్థలో కార్పోరేటర్స్ గా ఎన్నికైన వారికి "హెల్త్ ఇన్సూరెన్స్" వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

ప్రజా సమస్యలపై ప్రాంతాల వారీగా వివిధ ప్రాంతాలలో పర్యటించుట వలన మరియు "కరోనా" కాలంలో వివిధ రకాలు సేవలు చేయుచూ ప్రజలలో మమేకమై (కలసి) ఉండుటవలన వివిధ అంటు రోగాలు ప్రబలే అవకాశాలు వుండుట వలన ప్రజా ప్రతినిధులైన కార్పోరేటర్స్ కు "హెల్త్ ఇన్సూరెన్స్" వచ్చే విధంగా నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

7/147- విజయవాడ నగరపాలక సంస్థకు కార్పోరేటర్స్ గా గెలిచిన ప్రజాప్రతినిధులకు మరియు కో-ఆప్షన్ మెంబర్లుగా నియమించబడిన వారికి నెలవారీగా ఇచ్చు "గౌరవ" వేతనమును పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

8/148- 18వ డివిజన్ లో 40 సం.ల నుండి 1500 ల "వడ్డెర" కుటుంబాల వారు నివసించుచున్నారు. వారి కుటుంబాలలో జరిగే వివాహములు మరియు ఫంక్షన్స్ జరుపుకొనుటకు నగరపాలక సంస్థ వారు స్థలమును కేటాయించినచో మా సొంత ఖర్చులతో కళ్యాణమండపమును నిర్మించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేసియున్నారు.

కావున వారి యొక్క విన్నపమును పరిశీలించి స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

9/149- రాష్ట్ర వ్యాపితంగా మునిసిపాలిటీలు, స్థానిక సంస్థలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు & అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ మరణిస్తే వారి కుటుంబ వారసులకు ఎక్స్-గ్రేషియా మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.25 Finance (HR1-Plg.&Policy) Dept., dt.18-02-2019న ఉత్తర్వులు జారీ చేసినది.

సదరు పై ఉత్తర్వులు అమలు చేయాలని కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు Endt. Roc.No.14024/129/2022, D-Sec – 6140910/2022/D2, dt.21-07-2022న ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.25, dt.18-12-2019 ను మరియు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ద్వారా రికార్డు చేసి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

10/150- రాష్ట్ర వ్యాపితంగా మునిసిపాలిటి, స్థానిక సంస్థలలో పని చేయుచున్న ఎంప్లాయీస్ మరణించినపుడు దహన సంస్కార కార్యక్రమాల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధి రూ.15,000/-లను సవరిస్తూ రూ.25,000/-లుగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా G.O.Ms.No.60, dt.06-07-2022న ఉత్తర్వులు జారీ చేసినది.

సదరు పై ఉత్తర్వులు అమలు చేయాలని కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు Endt. Roc.No.14024/132/2022 D-Sec – 6150001/2022/D2 dt.22-07-2022న ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.60, dt.06-07-2022ను మరియు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి ఉత్తర్వులను విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం నందు రికార్డు చేసి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

11/151- మునిసిపల్ పట్టణ ప్రాంతాలలో 35 సంవత్సరాలు వయస్సు కలిగిన నిరుపేద, అభాగ్యులైన అవివాహితగా జీవిస్తున్న ఒంటరి మహిళలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి "ఒంటరి మహిళా పింఛను" మంజూరు చేయుచున్నది.

ది.17-06-2022న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.22 ప్రకారం ఒంటరి మహిళా ఆధారు కార్డు లోని వయస్సు 50 సం.లకు పైబడి కోర్టు ద్వారా విడాకుల డిక్రీ పొంది ఉండాలని ప్రతి సంవత్సరము స్థానిక మండల తాహశీల్దారు గారిచే ధృవీకరిస్తూ సర్టిఫికేట్ తప్పక సమర్పించాలని తదితర నిబంధనలతో కూడిన ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.

కావున రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.22, తేది.17-06-2022 ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:

12/152- 16వ డివిజన్ లోని R.S.No.39, చోడిశెట్టి నరసింహనాయుడి వీధి చివరన ఉన్నటువంటి Flood bank ప్రస్తుతము మనుగడలో లేదు. **సదరు స్థలములో పాఠశాలను** నిర్మాణం చేయడానికి అనుమతిని మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

13/153- విజయవాడ నగరంలో 23వ డివిజన్ లో "నీటి మీటర్లు" సరిగా పని చేయక వాడకం రీడింగ్ కూడా ఎక్కువ చూపిస్తూ, ప్రైవేటు వ్యక్తులకు ఈ Reading and Billing కాంట్రాక్టు ఇవ్వటం వలన వారికి సరిగా అవగాహన లేకపోవడం వలన రీడింగు బిల్లులలో ఎక్కువగా రావటం, వాళ్ళు సరిగా రీడింగ్ తీయకపోవడం వలన సమాధానం సరిగా చెప్పకపోవడం వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాడకం అసలు లేకపోయినా రీడింగ్ ఎక్కువ చూపిస్తున్నటువంటి సంఘటనలు ఉన్నాయి. కావున నీటి మీటర్లు అన్నీ సక్రమంగా పనిచేసే విధముగా మరియు అవగాహన ఉన్న సిబ్బంది ద్వారా రీడింగ్ చేయవలసినదిగా కోరుచున్నాను.

14/154- విజయవాడ నగరంలో చాలా చోట్ల ఖాళీ స్థలాలు ఉండటం వలన, ప్రస్తుతము వర్షాకాలం కావున ఆ స్థలాలలో జమ్ము మరియు మురుగునీరు పేరుకుపోయి "లార్వా" ఎక్కువగా తయారు అవుతుంది. దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున మలేరియా డిపార్టుమెంటు వారు ALO వర్కు మరియు ఆయిల్ బాల్స్, Fogging work, PDP చేయవలసినదిగా కోరుతున్నాను. వర్షాకాలం కావున వెంటనే ఈ పనులు పూర్తి చేయవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

15/155- విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు 11 జూన్ 2022 నుండి 21 జూన్ 2022 వరకు 11 రోజులు డిల్లీ, అమృత్ సర్, శ్రీనగర్, కాట్రా తదితర కార్పోరేషన్లు యందు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పధకాలను విజ్ఞాన యాత్ర ద్వారా సందర్శించడం జరిగింది. ఈ విధంగా కార్పోరేటర్ల విజ్ఞాన యాత్ర చేసిన కార్పోరేషన్ల యందు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు సమగ్రమైన రిపోర్ట్ ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఎజెండా అంశంగా సమగ్ర చర్చకు ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

కార్పోరేటర్లు నిర్వహించిన విజ్ఞాన యాత్ర సందర్భంగా లభించిన అనుభవాలను క్రోడీకరించి విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టును (DPR) నగరపాలక సంస్థ కౌన్సిల్ ఎజెండా అంశం ద్వారా సమగ్ర చర్చకు ప్రవేశ పెట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

16/156- విజయవాడ నగరపాలక సంస్థ అన్ని డివిజన్లలో ప్రభుత్వ సంక్షేమ పింఛన్లు అర్హులైన లబ్దిదారులందరికీ చెల్లించబడుచూ, అర్థాంతరంగా నిలుపుదల చేయడం వలన వారు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుచున్నారు.

కావున అర్ధాంతరంగా నిలుపుదల చేయబడిన పించన్లు అన్నింటినీ వెంటనే మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

17/157- విజయవాడ నగరంలో AP టిడ్కో సంస్థ ద్వారా నిర్మించబడిన నివాస గృహాలు కేటాయించుటకు గుర్తించబడిన అర్హులైన లబ్దిదారులకు నివాస గృహాలు వెంటనే కేటాయించి అప్పగించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

18/158- విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో అప్రూవల్ చేసిన లే-అవుట్స్ ద్వారా నగరపాలక సంస్థకు ఆయా లే-అవుట్ ప్రజల మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం కేటాయించబడిన కామన్ స్థలాలను విక్రయించుటకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.389 & G.O.Ms.No.390 లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

ఆ విధంగా కేటాయించబడిన కామన్ స్థలాలలో మౌళిక సదుపాయాల కల్పనకు నగరపాలక సంస్థ ద్వారా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

19/159- విజయవాడ నగరంలో వివిధ నివేశనా స్థలాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న నివాస గృహాలను ఆయా లబ్దిదారులకి చ.గజం 10 రూపాయలకి రిజిస్ట్రేషన్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

20/160- డివిజన్లలో ఏదైనా పని ప్రారంభించేటపుడు కానీ, ప్రారంభం అయిన తరువాత కానీ ప్రజలకు సమాచార పత్రమును కంపల్సరీగా ఆ వర్కు జరిగే ప్రాంతంలో ఎక్కడో ఒక చోట ప్రహరీ గోడ మీద ప్రజలకు అర్థమయ్యే రీతిలో వ్రాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/161- నగరంలో పెండింగు ఉన్న Property tax బకాయిలను అన్నింటిని వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

22/162- నాడు-నేడు ద్వారా School పనులు వెంటనే చేయించి (building work) School పిల్లల చదువునకు ఇబ్బంది లేకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/163- రానున్న వర్షా కాలములో దోమలు ఎక్కువగా పెరుగుతాయి. కాబట్టి దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకొనినచో దోమలు వలన కలుగు జ్వరములు నివారించవచ్చును. కనుక తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

24/164- వాటర్ పైప్ లైన్స్ రిపైర్స్, లీకేజులకు సంబంధించిన స్టాఫ్ తక్కువగా ఉండుట వలన కొండ ప్రాంతములో మరియు దిగువ ప్రాంతములలో సమస్యలను పరిష్కరించుటకు తగిన సిబ్బందిని వెంటనే నియమించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

25/165- వీధి కుక్కల వలన నగర ప్రజలు రాత్రులు వాటి అరుపులు, ఏడుపుల వలన నిద్రపోవటం లేదని complaint చేస్తున్నారు. మరియు అవి మనుషుల పైకి ఎగబడటం వలన accidents అవుతున్నవి. కరవటం వలన ఇబ్బంది పడుతున్నారు. ఇది రాష్ట్ర, దేశ సమస్య లాగా ఉంది. కావున ప్రజా ప్రతినిధులను మరియు officers తో ఒక కమిటీ వేసి Blue Cross Society వారికి మనము పడే బాధ ఒక Representation ఇచ్చి సమస్య పరిష్కార మార్గము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/166- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పని చేయుచున్న శానిటేషన్ మరియు మలేరియా కార్మికులకు 2022 జనవరి నుండి హెల్త్ అలవెన్సు వేతనం బకాయిలు చెల్లించబడలేదు. కావున హెల్త్ అలవెన్సు బకాయిలు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/167- ప్రస్తుత వర్షాకాలంలో చిన్నపాటి వర్షాలకే నగరంలోని ప్రధాన రోడ్లు జలమయమై డ్రైన్లు పొంగి ప్రవహిస్తున్నందున తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుచున్నవి. నగరములో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణ ప్రణాళికా ప్రాజెక్టు నందు పేర్కొని చేపట్టిన పనులు 50% మాత్రమే నిర్మించబడి మిగిలిన పనులు అర్థాంతరంగా నిలిపివేయబడినవి. డ్రైన్ల నిర్మాణ ప్రాజెక్టు వ్యయం రూ.461 కోట్ల రూపాయలకు గాను కేవలం రూ.172 కోట్ల రూపాయల వ్యయమునకు సంబంధించిన పనులు పూర్తి చేయబడి, మిగిలిన నిధులు ఖర్చు చేయబడలేదు.

కావున నగరంలో ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు జలమయం నుండి నివారణ చేయుటకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/168- 21వ డివిజన్ లోని కరకట్ట మెట్లు పాడైపోయి వున్నవి. వర్షా కాలములో పూర్తిగా పాడైపోయి నడుచుటకు ప్రజలకు మరింత అసౌకర్యముగా వున్నవి. కావున వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

29/169- నగరంలో LRS స్కీమ్ క్రింద అప్లయి చేసుకున్నటువంటి వారందరికీ కూడా త్వరగా పూర్తి చేసినట్లైతే VMC కి ఆదాయం కూడా వస్తుంది. కావున ఈ స్కీమ్ లో పెండింగ్ ఉన్నటువంటి Files ను clear చేయవలసినదిగా కోరుతున్నాను.

30/170- నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని నగరం మొత్తం పకడ్బందీగా అమలు చేయాలంటే మేయరు గారు, పార్టీ కార్పోరేటర్లు, సీనియర్ అధికారులతో ఒక కమిటీ, అలాగే డివిజన్ స్థాయిలో స్థానిక కార్పోరేటరు డివిజన్ అధికారులతో ఒక కమిటీ వేసి ప్రతి నెలా దీని మీద సమీక్షించుకునే విధముగా ఒక ప్రణాళికను తయారు చేయాలని కోరుచున్నాను.

31/171- నగరంలో ఆస్థిపన్ను పెద్ద మొత్తములో బకాయిలు ఉన్నవారు, కోర్టులో కేసులు వేసి చెల్లించకుండా ఉన్నవారు చాలామంది ఉన్నారు. వారి వలన VMC ఆదాయానికి గండి పడుతున్నది. బకాయి ఉన్నవారిని గుర్తించి వారి వద్ద నుంచి ఆస్థిపన్నును వసూలు చేయవలసినదిగా కోరుచున్నాను.

32/172- నగరంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో షార్ట్ ఫాల్స్ క్రింద ఉన్నవారిని గుర్తించి వారి వద్ద నుంచి VMC కి రావలసిన అమౌంట్ లను వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

33/173- నగరంలో కొన్ని కొన్ని డివిజన్ లలో శానిటరీ కార్యాలయాలు లేవు. అవి లేకపోవటం వలన సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రతి డివిజన్ లో శానిటరీ కార్యాలయం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

34/174- 8వ డివిజన్ లో sanitary workers తక్కువ ఉండటము వలన main roads ప్రాధాన్యత ఇవ్వటము వలన colony roads కి వర్కర్స్ లేక sanitation సరిగ్గా జరగటం లేదు. కావున workers ని పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/175- 8వ డివిజన్ లో చెత్త ఎక్కువగా ఉంటుంది. Commercial, College, Residential area ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ వచ్చే చెత్తకు సరిపడా vehilces trips వేయడం లేదు. కావున Vehiles trips పెంచవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:</u>**

36/176- 32వ డివిజన్ లోని Lotus Land Mark Sector-1 లో గల walking track ని త్రివ్వి పబ్లిక్ ని అనుమతించట్లేదు. కావున కార్పోరేషన్ వారు తగిన చర్యలు తీసుకుని పబ్లిక్ ఆరోగ్య దృష్ట్యా ప్రజలను అనుమతించవలసినదిగా కార్పోరేషన్ వారు Boards పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

37/177- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన స్మశాన వాటికల నిర్వహణ పూర్తిగా నగరపాలక సంస్థ వారి పరిధిలో ఉండేటట్లుగాను స్మశానవాటికలలో ఖననం లేక దహనం కార్యక్రమమం చేయుటకు తగు రేట్లు నిర్ణయించి ప్రతి స్మశాన వాటిక బయట బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగాను వాటిపై పర్యవేక్షణ ఉన్నత స్థాయి అధికారికి ఇస్తూ వారి ఫోన్ నెంబరు మరియు టోల్ ఫ్రీ నెంబరు బోర్డుపై వ్రాసి ఉండేటట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:</u>**

38/178- ది.30-09-2021న గల కౌన్సిల్ సమావేశములో అంశము 454 నందు నగరపాలక సంస్థ ఉద్యానవన శాఖ వారు పార్కుల నిర్వహణపై ప్రవేశపెట్టిన నిబంధనలు మరియు షరతులలో షరతు 11 రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ లను భయభ్రాంతులను చేసే విధముగా ఉన్నది. కావున సవరణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ వారికి వచ్చిన ప్రతిపాదనలు

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.33, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

39/179- 15వ డివిజన్ లో గల కొల్లిపర వీధిలో ఎడమ వైపు నుండి కుడి వైపున గల రోడ్డునకు కీ.శే. రాయపాటి కొండలరావు గారి వీధిగా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు.

కావున సదరు వీధికి కీ.శే. "రాయపాటి కొండలరావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.34, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

40/180- 15వ డివిజన్ లో గల రాయపాటి వెంకట రమణ వీధి ఎదురుగా ఉన్న అడ్డ రోడ్డుకు "సంకుల అన్నపూర్ణమ్మ వీధి" గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.35, తేది. 24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

41/181- మారుతీనగర్ లో వీరన్న వీధి మరియు కోకో కోలా స్ట్రీట్ పక్కన ఉన్న రెండు సందులకు "యాదవుల బజారు" అని పేరు పెట్టవలసినదిగా స్థానిక ప్రజలు కోరడమైనది.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.36, తేది. 24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

42/182- తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్ మహానాడు రోడ్డులో కరెంట్ తీగల క్రింద గల 100' రోడ్డు "My Mart" జంక్షనులో "శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ)" మాజీ మంత్రివర్యులు గారి విగ్రహాన్ని మా స్వంత నిధులతో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.37, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

43/183- ఆయుష్ హాస్పటల్ రోడ్డులో తీగల క్రింద రోడ్డు నుండి వెళ్ళు రోడ్డు భారతీ నగర్ చివర సదరు రోడ్డుకు కలిసే జంక్షన్ లో శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహమును మా స్వంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.38, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

44/184- 3వ డివిజన్ గుణదల హరిజనవాడ జంక్షనులో అనగా డెంటల్ గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా మా స్వంత నిధులతో శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.39, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

45/185- 61వ డివిజన్ పాత పాయకాపురంలో చెరువు కలదు. దానిని గతములో YSR స్మృతి వనముగా గత కౌన్సిల్ నందు తీర్మానము చేసి యున్నారు. కాలక్రమములో VMC వారు దానిని అధునాతనముగా షుమారు రూ.2.50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పార్కుగా మార్చటం జరిగింది. కావున దానికి “YSR పార్కు” గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.45, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

46/186- CK రెడ్డి రోడ్డు నుంచి రాజరాజేశ్వరీ పేట వెళ్ళే బుడమేరు కట్ట రహదారికి దివంగత నేత మాజీ MLA “కాకర్లపూడి సుబ్బరాజు రోడ్డు” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.46, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

47/187- గాళ్ళ వెంకయ్య నగర్ నందు గల 2వ రోడ్డుకి “తెలుగు జానా బాయి” పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి ఎస్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.47, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

48/188- ఎన్నో సంవత్సరాలుగా ఉన్న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం పేరును మార్చి కళాక్షేత్రంగా పెట్టినారు. డా.తుమ్మలపల్లి హరినారాయణ (దాత) ఇచ్చినటువంటి వారి పేరును పెట్టి ఇప్పుడు తొలగించడం అవమానం. కావున యధావిధిగా తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంగా పేరును ఉంచవలసినదిగా కోరుచున్నాను. మరియు ఆ దాత విగ్రహాన్ని కళాక్షేత్రం నందు ఆ ట్రస్ట్ వారి స్వంత నిధులతో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిని ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.48, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

49/189- 34వ డివిజన్ పరిధి లోని YSR పార్కు నందు మహానేతలు డా.బి.ఆర్. అంబేద్కర్, శ్రీ బాబు జగజ్జీవన్ రామ్ గార్లు మరియు కులమతాలకు అతీతుడు సేవలకు అండగా నిలబడిన నేత

శ్రీ వంగవీటి మోహనరంగా గారి విగ్రహాల ప్రతిష్ఠకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.50, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

50/190- 27వ డివిజన్ నందు స్వర్గీయ బొప్పన రాఘవేంద్రరావు గారి పేరును డివిజన్ లోని స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు ఫౌండ్రీ వీధికి పెట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.51, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

51/191- 27వ డివిజన్ నందు స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహమును స్థానిక ప్రజల అభ్యర్ధన మేరకు గులాబీతోట సెంటర్ నందు నిర్మించుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>పట్టణ ప్రణాళికా విభాగము వారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.54, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

52/192- శ్రీ యస్.జనార్ధనరావు మరియు ఇతరులు, 46వ డివిజన్ పాల ఫ్యాక్టరీ ప్రాంతములోని నాగమ్మ సత్రం పక్క వీధిలో గత 20 సం.ము ల నుండి నివసించుచున్నారని సదరు వీధి అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కీర్తి శేషులు శ్రీ రాయన విశ్వేశ్వరరావు గారు ఎంతో కృషి చేసినారని కావున సదరు వీధికి శ్రీ రాయన విశ్వేశ్వరరావు గారి వీధిగా నామకరణం చేయవలసినదిగా కోరుతూ గౌ.మేయరు గారికి అర్జీని సమర్పించియున్నారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము 1955 నందలి సెక్షన్ 418 ప్రకారము ఏదైనా రోడ్డు / జంక్షన్ పేరు పెట్టుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదముతో రోడ్డు / జంక్షన్ పేరు పెట్టవచ్చునని తెలియజేయడమైనది.

కావున సదరు రోడ్డు అనగా పాల ఫ్యాక్టరీ ప్రాంతములోని నాగమ్మ సత్రం పక్క వీధికి పేరును నిర్ణయించు విషయములో ట్రాఫిక్ & స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ వారు చర్చించి తగు నిర్ణయం తీసుకొనుటకు ప్రత్యేక కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.G4-108282/2022)

**<u>హార్టికల్చర్ విభాగము వారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.55, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-</u>**

53/193- విజయవాడ నగరపాలక సంస్థలో గల 4వ వార్డు కార్పోరేటర్ గారి ప్రతిపాదనలు అనుసరించి కౌన్సిల్ వారికి చర్చనీయాంశము స్పెషల్ కమిటీ వారు వివరాలు అడిగియున్నారు. C.R.No.696,

dt.18-12-2021 ప్రకారము 18-12-2021 & 19-02-2022 జరిగిన కౌన్సిల్ వారి తీర్మానమును అనుసరించి 4వ వార్డు కార్పోరేటర్ గారు CTO కాలనీ ఏరియాలో ఉన్న పార్కునకు పేరు పెట్టుటకు 4వ వార్డు కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు గారు కౌన్సిల్ లో నెం.65/696 లో ప్రతిపాదించినారు. సెక్రెటరీ సెల్ వారు రిమార్కులు కోరియున్నారు. అందుకుగాను కాలనీ కమిటీ వారు పార్కు అభివృద్ధి చెందుతుంది అనియు నగరపాలక సంస్థ వారికి తన కుమారుడైన తంగెళ్ళమూడి రవీంద్ర ప్రతాప్ కుమార్ గారు రూ.30,000/- D.D.లు ద్వారా dt.14-03-2012 VMC ఆఫీసుకి కట్టియున్నారనియు తన తండ్రి గారి పేరు "శ్రీ తంగెళ్ళమూడి భాస్కర రావు" గారి పేరుతో నామకరణము చేయుటకు తయారు చేసిన ప్రియాంబులు క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఆమోదమునకు ఉంచడమైనది. (Rc.H1-108125/2022)

**శ్రీమతి అవుతు శ్రీ శైలజ, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.56, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

54/194- ఇందిరా నాయక నగర్ లో జమ్మిచెట్టుకి ఎడమ వైపున గల రోడ్డు అనగా నందినీ హై ల్యాండ్స్ అపార్టుమెంట్స్ రోడ్డునకు "లఖం రాజు వారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ మహమ్మద్ రుహుల్లా, MLC గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.58, తేది.24-05-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

55/195- 54వ డివిజన్ ఇప్పుడు కొత్త 59వ డివిజన్ మాజీ కార్పోరేటర్ మరియు MLC కీ.శే. శ్రీమతి Md.కరీమున్నీసా గారి యొక్క విగ్రహాన్ని సింగ్ నగర్ పెట్రోల్ బంక్ పక్క గల స్థలంలో మా సొంత ఖర్చుతో ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదన పెట్టడం జరిగింది.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.59, తేది.24-05-2022 నందు పాడైపోయిన పాత విగ్రహముల స్థానములో 3 కొత్త విగ్రహములు పెట్టుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

56/196- 24వ డివిజన్ లోని గిరిపురం నందు స్థానిక ప్రజల కోరిక మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహము మరియు స్వర్గీయ గౌ.శ్రీ డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము మరియు మాజీ భారత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ గారి విగ్రహమును మా స్వంత నిధులతో ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.7, తేది.12-04-2022 నందు CMOH మరియు AD(H) గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది:-**

57/197- 20, 21, 22 డివిజన్ లకు రణదివె నగర్ కరకట్ట ప్రాంతంలో క్రింద "రివర్ బెడ్" ఏరియాలో తుమ్మ చెట్లు మరియు చెత్తా చెదారం పేరుకుపోయినవి. వాటిని త్వరితగతిన clean చేయించవలసినదిగా కోరటమైనది.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.43, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

58/198- భాగయ్య బజారు, అచ్చమ్మ బజారు, దానయ్య బజారు, యాదవుల బజార్ల లో అమృతపథకంలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్లు వేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. కానీ, వర్షపు నీరు వెళ్ళుటకు సైడ్ డ్రైన్స్ సరిగా లేవు. కావున, సైడ్ డ్రైన్స్ నిర్మాణము చేయాలని కోరుతున్నాను.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.44, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

59/199- పాత 14వ డివిజన్ రిటైనింగ్ వాల్ కు ఉత్తరముగా మురుగునీరుపారుదల లేక ఎక్కడికక్కడే నిలబడి ఉండుట కారణముగా దోమలు విపరీతముగా వ్యాప్తి చెందటం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుచున్నందున సదరు ప్రాంతము నందు తక్షణం అవుట్ ఫాల్ డ్రైనేజి నిర్మాణముతో పాటు రోడ్డు నిర్మాణము కూడా చేయవలసిందిగా కోరుచున్నాను.

**శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, 63వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.46, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

60/200- 63వ డివిజన్ లోని MIG కాలనీలో కొత్తగా నిర్మించిన విద్యుత్ సబ్-స్టేషన్ కి సరైన దారి లేనందున చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, సబ్-స్టేషన్ రోడ్డు మరియు MIG కాలనీ రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.47, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

61/201- కరణం గారి బజారు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ సరిగా లేకపోవుట వలన మ్యాన్ హోల్స్ పొంగుతున్నాయి. కావున, పైప్ లైనులు సరిచేసి రోడ్డు నిర్మాణము చేయాలని కోరుతున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.48, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

62/202- శ్రీలంక కొండ మీదకు దేరంగుల వీధి నుండి మెట్ల మార్గం నిర్మించవలసినదిగా మరియు కొండ మీద క్రాస్ రోడ్లను డ్రైనేజి, సైడ్ డ్రైన్ సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్, 12వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.49, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

63/203- 12వ డివిజన్ కరివేపాకు తోటలో వున్న మెయిన్ రోడ్డుకు దక్షిణముగా రెండు చిన్న రోడ్డులు క్రొత్తవి ఏర్పడి వున్నవి. అ రెండు రోడ్లు మట్టి రోడ్లుగా వున్నవి. కావున, ఆ రెండు రోడ్లకు ఎస్టిమేట్లు తయారు చేయుటకు మరియు అరెండు రోడ్లను వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.50, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

64/204- అయోధ్య నగర్ మెయిన్ రోడ్డు గుంతల మయమై స్పీడ్ బ్రేకర్ లు సరిగా లేకపోవడం వలన ప్రజలు అవస్థలు పడుతున్నారు. వాటిని మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.52, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

65/205- 60వ డివిజన్ వాంబే కాలనీ లో కొన్ని చోట్ల పారిశుధ్య సమస్యల వలన కాల్వలలో మురికి నీరు నిలచిపోయి దోమలు అధికంగా వుండటం వలన ప్రజలందరు జ్వరాల బారిన పడుచున్నారు. కావున, ఎ-బ్లాక్, బి-బ్లాక్, డి-బ్లాక్ మరియు జి-బ్లాక్ ల నందు కొత్త కల్వర్ట్ లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.54, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

66/206- **22వ డివిజన్ నందు గల స్వర్గపురి 6వ లైన్ లోపల చిన్న ఇన్నర్ రోడ్డు (విజ్జి దొడ్డి) డౌన్ అవ్వడం వలన నీరు ఆగిపోవడం జరుగుతుంది. కావున, రోడ్డు ఎత్తు పెంచి నూతన రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.**

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.55, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

67/207- 22వ డివిజన్ లోని డ్వాక్రా సంఘ సభ్యులకు మీటింగ్ హాల్ లేకపోవడం వలన రోడ్డు మీద మీటింగ్ లు పెట్టు కోవడం జరుగుచున్నది. కావున, 112 వ సచివాలయం ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ స్థలం (జిమ్ బిల్డింగ్) నందు రెండు రూములు మరియు ఒక బాత్రూమ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొండాయగుంట మల్లేశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.56, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

68/208- 27వ డివిజన్ నందు బావాజీపేట 4వ లైన్ మొదట్లో సైడ్ డ్రైన్ పై కల్వర్ట్ ఎత్తు పెంపుదల మరియు కల్వర్ట్ అడుగు భాగము పునః నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొండాయగుంట మల్లేశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.57, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

69/209- రజక వీధి డోర్ నెం.24-24-12 వద్ద గల సైడ్ డ్రైయిన్ పై కల్వర్ట్ ఎత్తు పెంపుదల మరియు కల్వర్ట్ అడుగు భాగము పునః నిర్మాణము కొరకు స్థానికుల విజ్ఞప్తి మేరకు.

కావున, పైన పేర్కొన్న కల్వర్ట్ ల ఎత్తు పెంపుదల మరియు కల్వర్ట్ అడుగు భాగములు పునః నిర్మాణము కొరకు తగు చర్యలు తీసుకోవలసినదిగా **ప్రతిపాదించుచున్నాను.**

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.59, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

70/210- 8వ డివిజన్ లో ప్యాచ్ వర్క్స్ పెండింగ్ లో వున్నవి. రోడ్లుపాడై గుంటలు ఏర్పడి వాహన చోదకులు యిబ్బంది పడుతున్నారు. ప్యాచ్ వర్క్స్ వెంటనే చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.60, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

71/211- 8వ డివిజన్ పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు సైడ్ కాల్వలు ఒక వైపున పూడ్చి వేస్తున్నారు. దీనివలన వర్షము వచ్చినప్పుడు ఫ్లో సరిగ్గా లేక కొండ ప్రాంతము నుండి వచ్చు నీరు ఇక్కడ చేరుట వలన రోడ్డు జలమయము అవుతుంది. కనుక సరియైన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వియ్యపు అమరనాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.63, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

72/212- మొగల్రాజపురం లో తోట నారాయణమ్మ వీధిలో సైడు కాలవలు,మెట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైన్ వేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.65, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

73/213- 26వ డివిజన్ లోని బలరామ కృష్ణయ్య వీధి (దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి) పాడై పోవటం వలన ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. అందువలన రోడ్డు మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.66, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

74/214- 26వ డివిజన్ లోని కుటుంబరావు వీధి బాగా పాడైపోవడం వలన రాకపోకలకి ఇబ్బందిగా వుంది. అందువలన రోడ్డు మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.68, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

75/215- 13–14 డివిజన్ ల మధ్య ప్రధాన రహదారి అనగా వీరంకి డాంగే కుమార్ కమ్యూనిటీ హాలు రోడ్డు, పూర్తిగా గోతులు పడి రాకపోకలకు చాలా యిబ్బందిగా వున్నది. కావున, ఈ రోడ్డుకు సి.సి. ప్యాచ్ లు వేసి రిపేర్ చేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.69, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

76/216- 62వ డివిజన్ లో కాలువలు సరిగా లేకపోవడం వలన పారిశుద్ధ్యం అధ్వాన్నముగా వున్నది. వెంటనే కాలువలు మరమ్మత్తు చేయించవలసినదిగా కోరుతున్నాను. అలాగే గతములో L&T వారు కాలువలు నిర్మించినారు. అవి నీరు ముందుకు వెళ్ళకుండా అక్కడే నిలచిపోవడంతో దోమలు ఎక్కువ అవుతున్నవి. వాటిని కూడా మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.70, తేది.01-08-2022 నందు ముఖ్యమైన 4 కూడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు వేయుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది.**

77/217- వాంబే కాలనీ 60వ డివిజన్ లో ఇరవై స్పీడ్ బ్రేకర్లను వేయించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.75, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

78/218- 9వ డివిజన్ లోని మైత్రేయ రోడ్డు చివర కొంత భాగం రోడ్డు అసలు వేయలేదు. అక్కడ ప్రజలు రోడ్డు లేక యిబ్బంది పడుచున్నారు. కనుక ఈ రోడ్డు సి.సి. రోడ్డుగా వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**కుమారి కేశినేని శ్వేతా చౌదరి, 11వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.76, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

79/219- భాగయ్య బజార్, అచ్చమ్మ బజార్, దానయ్య బజార్, యాదవుల బజార్ లలో అమృత్ పథకంలో భాగంగా రోడ్డులు నిర్మించడం వలన స్టార్మ్ వాటర్ డ్రైనేజీలు ధ్వంసమవ్వడం వలన వర్షాలు వచ్చినప్పుడు వర్షపు నీరు పారుదల లేక ప్రజలు యిబ్బందులు పడుతున్నారు. కావున, స్టార్మ్ వాటర్ డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.77, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

80/220- 24వ డివిజన్ లోని సీతారామపురం నందు "శ్రీనివాస రావు వీధి" లో రోడ్లు బాగా గుంటలు పడటంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున, దయచేసి సి.సి. రోడ్లు వేయవలసినదిగా మనవి. మరియు సైడ్ డ్రైన్స్ లేనందున ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కావున, సైడ్ డ్రైన్స్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.78, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

81/221- 24వ డివిజన్ లోని పుష్ప హోటల్ దగ్గర "పట్బతి ప్రసాద రావు వీధి" లో సి.సి. రోడ్డు లేనందున ప్రజలు ఎన్నో సమస్యలతో యిబ్బందిపడుచున్నారు. మరియు చిన్న పిల్లలు రోడ్డు లేనందున క్రింద పడిపోతున్నారు. కావున, సి.సి. రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.79, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

82/222- న్యూ రాజ రాజేశ్వరి పేట 57వ వార్డు నందు ఇంటి నెం.1749 నుండి ఇంటి నెం.1724 వరకు గతంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు గత 5 సం.ము లుగా రకరకాల కారణాల చేత త్రవ్వబడి బాటసారులకు, వాహనదారులకు చాలా యిబ్బంది కలుగజేయుచున్నది. రోడ్డు మీద ఏర్పడిన గుంతల కారణంగా ద్విచక్రవాహనాల మీద నుండి క్రింద పడడం, ఎత్తు పల్లాల వలన వెన్నెముకకు సంబంధించిన సమస్యలు నివాసస్తులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యముగా రాత్రి సమయంలో కంటి సమస్యలు వున్న వారు యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోవు వర్షా కాలములో మరిన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయి. కావున, ఈ సమస్యలన్నీ దృష్టిలో వుంచుకొని సత్వరమే ఈ వేసవి ముగిసే లోపు శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టవలసినదిగా, స్థానిక ప్రజా ప్రతినిధిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.80, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

83/223- జోజి నగర్ 2వ లైన్ నుండి మెయిన్ రోడ్డుకు వాడుచున్న దారిని అభివృద్ధిపరచవలసినదిగా మరియు "సాయి దుర్గా నగర్" లో కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రక్కన గల చిన్న రోడ్డును కూడా అభివృద్ధి పరచవలసినదిగా కోరుచున్నాను.

గంగరాజు క్వారీలో వున్న రోడ్డు పాడైపోయి సదరు ప్రాంత ప్రజలకు యిబ్బందిగా వున్నది. వెంటనే తగు చర్యలు తీసుకొని రోడ్డు అభివృద్ధిపరచవలయును.

**శ్రీమతి ఆలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.81, తేది.01-08-2022 నందు కల్వర్టులు మరియు వాటర్ సప్లై పైపు లైను వేయుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

84/224- 62వ డివిజన్ లో లక్ష్మీనగర్ లోని కృష్ణా జిల్లా సహకార బ్యాంకు ప్రక్కన వాటర్ లైన్ మరియు సిమెంట్ రోడ్డు వేయవలెను. అలాగే పాయకాపురంలోని కాలువ మీద కల్వర్ట్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు 268, 269 సచివాలయములు వర్షం వచ్చినప్పుడు కారుతున్నవి. దానివలన సచివాలయ సిబ్బంది ఇబ్బందికి గురియగుచున్నారు. కావున, సచివాలయములు కొత్తవి నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఆలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.82, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

85/225- 62వ డివిజన్ లో సైడ్ కాలువలు అధ్వాన్న స్థితిలో వున్నాయి. దాని వలన మురుగు నీరు పారడం లేదు. దాని వలన దోమలు ఎక్కువగా ఉండటము వలన ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి రోగాల బారిన పడుతున్నారు. కావున, వాటిని కొత్తగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.84, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

86/226- 25వ డివిజన్ నందు గల గార్లపాటి వారి వీధి రోడ్డు పూర్తిగా పాడై స్థానిక ప్రజలు యిబ్బంది పడుచున్నారు. కావున, ఈ రోడ్డును సి.సి. రోడ్డుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.85, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

87/227- 25వ డివిజన్ నందు గల కొత్త వంతెన నుండి ఏలూరు రోడ్డు వరకు గల (ఆంజనేయ స్వామి గుడి వీధి) రోడ్డుకు బి.టి. రోడ్డు వేయవలసినడిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.86, తేది.01-08-2022 నందు రోడ్డు ప్యాచ్ వర్క్కులు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

88/228- 25వ డివిజన్ నందు గల రోడ్లు అన్నింటికీ (బి.టి. రోడ్డు మరియు సి.సి. రోడ్డు) మరమ్మత్తులు మరియు మ్యాన్ హోల్స్ ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.87, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

89/229- 22వ డివిజన్ లోని దోబిఖానాలో రజకులు వృత్తి చేసుకొనేందుకు వీలుగా వారికి గత 30 సం.ముల క్రితం రేకులషెడ్డు ఏర్పాటు చేశారు. రేకులు పాడైపోయినందున వాటి స్థానంలో నూతన రేకులు మరియు ఫ్లోరింగ్ టైల్స్ మరియు వారికి బాత్ రూములు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. అ షెడ్డులో కరెంట్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రజక వృత్తి చేసుకొను వారికి పైన తెల్పిన సౌకర్యములు కల్పించవలసినదిగా ప్రార్థన.

**శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి, 26వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, కమిటీ వారు తీర్మానము నెం.89, తేది.01-08-2022 నందు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:-**

90/230- 26వ డివిజన్ అల్లూరి సీతారామరాజు వంతెన నుంచి మాచవరం డౌన్ వరకు గల కాలువ గట్టు రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం తవ్వి వేయబడి పూర్తిగా గుంటలతో వదిలివేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున CC రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.17-08-2022**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

91/231- ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నగరపాలక సంస్థలో పని చేయుచున్న జూనియర్ అసిస్టెంట్ల నుండి సీనియర్ అసిస్టెంట్ల వరకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్పు చేయాలి. Long standing లో పని చేయుచున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్లను మార్చి కొత్త వారికి అవకాశం కల్పించాలి. CCA G.O. ని అమలుపరచాలి.

గత కౌన్సిల్ లో 93/93గా ప్రతిపాదనను ఆమోదించి కూడా ఇప్పటివరకు అమలుపరచలేదు. కావున దానిపై వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరటం అయినది.

92/232- విజయవాడ నగరపాలక సంస్థలో 2016 పుష్కరాల సమయంలో ADH గారికి support గా సూపర్ వైజర్లు తక్కువ ఉండుట వలన 3 పోస్టులు కాంట్రాక్టు పద్ధతిపై హార్టికల్చర్ కి తీసువటం జరిగింది (H.O) లు. అప్పటిలో వారి జీత భత్యాలు 20 వేలుగా తీసుకోవటం జరిగింది. కౌన్సిల్ ప్రతిపాదన ప్రకారం. ప్రస్తుతం వారికి 35 వేల రూపాయలు జీతాలు G.O. లేకుండా ఏ విధంగా చెల్లిస్తున్నారు. కావున తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

93/233- వాంబే కాలనీ 60వ డివిజన్ లో చెత్త డంపింగ్ యార్డు సమీపములో ఉండటం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయి. దోమల వలన ప్రజలకు విష జ్వరాలు వస్తున్నాయి. కావున, అక్కడ నివసిస్తున్న పేద ప్రజలకు ప్రతి ఇంటికీ దోమలు తెరలు పంపిణీ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

94/234- విజయవాడ తూరుపు నియోజక వర్గపు 3వ డివిజన్ శ్రీరామచంద్ర నగర్ లో కాలనీకి సంబంధించి ఒక రోడ్డు నుండి మరొక రోడ్డుకు వెళ్ళే మార్గము షుమారు 50 మీటర్లు బండి అప్పారావు అను వారికి సంబంధించిన ప్రైవేటు భూమిని సేకరించి వారికి బాండ్లు ఇచ్చి సదరు రోడ్డును వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

95/235- వాంబే కాలనీ 60వ డివిజన్ లో అంగన్ వాడీ స్కూల్ నందు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుచున్నారు. కావున అక్కడ టాయిలెట్స్ నూతనంగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు మరియు TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

96/236- విజయవాడ నగరంలో సైడ్ డ్రైన్స్ లేకపోవటం వలన రోడ్లు మీద వర్షం వచ్చినప్పుడు నీరు నిలుపుదల అవుతుంది. దీనివలన స్థానిక ప్రజలు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవటం వలన వర్షం వచ్చినప్పుడు నగర వ్యాప్తంగా డ్రైనేజీ పొంగి పొర్లుతుంది. పంపింగ్ హౌస్ లు సరిగా maintenance లేకపోవటం వలన ఈ ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. నగరంలోని UGD లైన్లు అన్నీ షుమారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినవి కావున లైన్లు బ్లాకు అయి రోడ్లు అన్నీ మురుగునీటితో పాడు అవుతున్నాయి. వీటన్నింటినీ వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

97/237- ఆంధ్రప్రదేశ్ 'క్లాప్' ప్రోగ్రామ్ ద్వారా విజయవాడ నగరం లోని నివాస గృహాలు మరియు వ్యాపార సంస్థల నుండి చెత్త బాస్కెట్ కలెక్షన్ ద్వారా సేకరించుటకు అయ్యే ఖర్చులను యూజర్ ఛార్జీల రూపంలో నిర్బంధంగా చెత్త పన్ను వసూలు చేయు విధానమును వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

98/238- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం లోని వాటర్ సప్లై, భూ గర్భ డ్రైనేజీ, వీధి దీపాలు (Street Lighting) మరియు ఉద్యానవన విభాగాలలో పని చేయుచున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు భారత రాజ్యంగ అచ్యున్నత ధర్మాసనమైన సుప్రీమ్ కోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు జరుపు విధంగా ఉన్న తీర్పును అనుసరించి వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

99/239- 38వ డివిజన్ కరకట్ట ప్రాంతము నందు ఫ్లై-ఓవర్ నిర్మాణం తరువాత గతంలో ఇళ్ళు తీసివేసిన చోట ఫ్లై-ఓవర్ పూర్తి అయిన తర్వాత షుమారు 30 గజములు స్థలము మిగిలినది. కావున, సదరు స్థలము ఆక్రమణలకు గురి కాకుండా ఆ స్థలమును సువర్చలా సహిత దాసాంజనేయ స్వామి గుడి యొక్క నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

100/240- 38వ డివిజన్ లో ఫ్లై-ఓవర్ నిర్మాణ సమయములో తొలగించబడిన సగం బిల్డింగ్ లు మరియు పాత బిల్డింగ్ లు ఉన్నవి. వాటికి ప్రభుత్వము వారు పూర్తి నష్ట పరిహారము చెల్లించియున్నారు. ఆ భవనములను పూర్తిగా కూల్చివేసి కబ్జాదారుల నుండి కాపాడి కార్పోరేషన్ వారు ఆ స్థలములను ఉపయోగము లోనికి తీసుకురావాలని కోరుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

101/241- పాముల మాలకొండయ్య గారు గతంలో 1987-92 వరకు 47వ డివిజన్ తరపున ప్రజాప్రతినిధిగా అనగా కార్పోరేటర్ గా సేవ చేశారు. రాణీగారితోటలో నివాసం ఉంటున్న వీరికి ఇప్పుడు వయసు రీత్యా జీవనాధారం లేక జరుగుబాటు లేక ఇల్లు గడవక ఇబ్బందులు పడుచున్నారు. వారికి కార్పోరేషన్ తరపున JnNURM ఇల్లు మరియు ఆర్థిక సాయం చేసి ఆదుకోవలసినదిగా కమీషనర్ గారిని వేడుకుంటూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

102/242- విజయవాడ నగర ప్రజలు వినియోగించు విద్యుత్తు వినియోగంపై ట్రూ అప్ ఛార్జీల రూపంలో అదనంగా విద్యుత్తు బిల్లులలో నిర్ణయించి వసూలు చేయు ఛార్జీలను APCPDCL సంస్థ రద్దు

పరచాలని విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం ఆమోదం ద్వారా కోరుచూ తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**దీ.08-08-2022వ తేదీన జరిగిన క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు చర్చించబడిన ఈ దిగువ చూపబడిన అంశములు (వరుస నెం.103 నుండి 118 వరకు) కమిటీ వారిచే ఆమోదించబడి కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించిన అంశములు**

**శ్రీమతి అంబడిపూడి నిర్మలకుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.60:**

103/243- మాచవరం యారం వారి వీధిలో గల డా. అంబేద్కర్ భవన్ లో వున్న ఖాళీ స్థలములో స్థానిక ప్రజల సౌకర్యార్థం పిల్లలకు ఆట పరికరాలు మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారు మరియు నలుగురు స్థాయీ సంఘ సభ్యుల ప్రతిపాదన -- తీర్మానము నెం.61:**

104/244- 3వ డివిజన్ నందు ESI హాస్పటల్ రోడ్డు లోను మరియు ఆయుష్ హాస్పటల్ రోడ్డు నందు స్వర్గీయ శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు అనుమతి ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించినారు.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు మరియు ముగ్గురు స్థాయీ సంఘ సభ్యుల ప్రతిపాదన -- తీర్మానము నెం.62:**

105/245- ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అమరజీవి కీ.శే. డా. శ్రీ Y.S.రాజశేఖర్ రెడ్డి గారు మరియు మాజీ మంత్రివర్యులు కీ.శే. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహములను క్రీస్తురాజపురం మెయిన్ రోడ్ లో నిర్మించుటకు స్థానికులు అనుమతి కోరుచున్నారు. అధికారులు సదరు ప్రాంతములను పరిశీలించి వీలైనంత తొందరగా పర్మిషన్ ఇప్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించినారు. (స్థానికులు తమ సొంత నిధులతో విగ్రహములను నిర్మించుటకు తమ ఆమోదము తెలిపియున్నారు.)

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు మరియు ముగ్గురు స్థాయీ సంఘ సభ్యుల ప్రతిపాదన -- తీర్మానము నెం.63:**

106/246- 4వ డివిజన్ భారతీనగర్ సుబ్బారావు కాలనీల సరిహద్దులలో షుమారు 250 చ.గజాల పార్కు స్థలము కలదు. సదరు స్థలమును స్థానికులైన శ్రీ చదలవాడ భాను ప్రసాద్, I.A.S., గారు ఇటీవల మరణించిన వారి కుమారుడు శ్రీ చదలవాడ కిరణ్ తేజ గారి పేరుతో అనగా "కీ.శే.చదలవాడ కిరణ్ తేజ విజయవాడ నగరపాలక సంస్థ ధ్యాన మందిరము" అను పేరుతో అభివృద్ధి చేయవలసినదిగా కోరుచూ ఇందుకుగాను తన వంతు సహకారముగా రూ.5,00,000/-లు ఇవ్వగలనని తెలిపినారు. కావున, సదరు స్థలము అన్యాక్రాంతము కాకుండా ఆమోదించవలసినదిగా కోరినారు.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు గారు & YSRCP ఫ్లోర్ లీడర్ మరియు నలుగురు స్థాయీ సంఘ సభ్యుల ప్రతిపాదన -- తీర్మానము నెం.64:**

107/247- మాజీ మంత్రివర్యులు కీ.శే. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గారి విగ్రహమును 1) ఫన్ టైమ్ క్లబ్ రోడ్ నందు 2) పంటకాలువ రోడ్ నందు నిర్మించుటకు స్థానికులు అనుమతి కోరియున్నారు. స్థానికుల సొంత ఖర్చులతో నిర్మించుటకు ముందుకు వచ్చుచున్నారు. వీలైనంత త్వరగా అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించినారు.

**శ్రీమతి మొహమ్మద్ షహీన సుల్తనా, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.66:**

108/248- 59వ డివిజన్ నందు గల రైతు బజారు వెనుక వీధినకు (డోర్ నెం.42-9-1 నుండి 42-9-15 వరకు) బ్లాక్ నెం.31 నకు "కళ్ళే లలిత వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించినారు.

**శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.68:**

109/249- 32వ డివిజన్ నందు మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం, అయోధ్యనగర్ ఆర్చ్ ప్రక్కన ప్రతిష్టించుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరినారు.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.69:**

110/250- గుణదల ప్రాంతములో గల 12వ సచివాలయము వున్న రోడ్డు నుండి డోర్ నెం.51-2-14/D గల యం.సూర్య ప్రకాష్ గారి ఇంటి వరకు గల రోడ్డునకు స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు వీధికి "కోనేరు వారి వీధి"గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.70:**

111/251- 49వ డివిజన్ చిట్టినగర్ నుండి తెలుగు బాప్టిస్ట్ చర్చి వరకు మెయిన్ రోడ్డు నందు ట్రాఫిక్ అస్త వ్యస్తముగా ఉండుట వలన ప్రజల సౌకర్యార్థము మెయిన్ రోడ్డులో డివైడర్ వేయగలరని ప్రతిపాదించినారు.

.

**కుమారి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.71:**

112/252- 45వ డివిజన్ లో నేను డివిజన్ పర్యటన చేయుచున్నప్పుడు నేను గమనించిన సితార ఏరియాలో రాము క్వారీ దగ్గర పిల్లల జైలు ఉన్న వీధిని "పిల్లల జైలు వీధి" గా పిలుస్తున్నారు. ఇంతకు ముందు ఆ వీధిలో ఇళ్ళు లేనందువలన, సరియైన పేరు పెట్టనందున ఆ వీధికి స్థానిక ప్రజలు "జూలూరి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరినారు.

కావున పై తెలిపిన వీధికి "జూలూరి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.72:**

113/253- 4వ డివిజన్ లోని N.T.R. కాలనీ నందు గల 3A రోడ్డునకు "డా. వెలగపూడి సాంబశివ రావు గారి రోడ్డు" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

.

స్థానిక ప్రజల కోరిక మేరకు గౌరవనీయులైన “డా. వెలగపూడి సాంబశివ రావు వీధి” గా సదరు వీధికి పేరు పెట్టవలసినదిగా కోరినారు.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.73:**

114/254- 4వ డివిజన్ లోని N.T.R. కాలనీ లోని రోడ్డు నెం.2Aనకు “సూరెడ్డి బాపనయ్య రోడ్డు” గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరినారు.

కావున, స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు రోడ్డునకు “సూరెడ్డి బాపనయ్య రోడ్డు” గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**శ్రీ ముసునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.74:**

115/255- 4వ డివిజన్ లోని N.T.R. కాలనీలో గల నెం.3 గల రోడ్డునకు “పిన్నమనేని ధనప్రకాష్ రావు రోడ్డు” గా నామకరణము చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరినారు.

కావున, స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు వీధికి అనగా N.T.R. కాలనీలో గల 3వ నెం. రోడ్డునకు “పిన్నమనేని ధనప్రకాష్ రావు రోడ్డు” గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.75:**

116/256- పటమటలంకలో వున్న చిన్న రామాలయం వీధి లోని డోర్ నెం.62-7-3 లో నివసించుచున్న “శ్రీ పొనమల కోటేశ్వరరావు గారు సదరు వీధిలో వున్న ప్రజలు, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో వున్న ప్రజల యందు మంచి వ్యక్తిగా గుర్తింపు పొంది వున్నారు.

కావున, డోర్ నెం.62-7-1 నుండి 62-2-19 వరకు గల రోడ్డునకు అచ్చట నివసించుచున్న ప్రజల కోరిక మేరకు “పొనమల కోటేశ్వరరావు వీధి” గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించినారు.

**కుమారి భీమిశెట్టి ప్రవల్లిక, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.76:**

117/257- గుణదల ప్రాంతములోని రామాలయం వీధిలో డోర్ నెం.50-6-1 నుండి డోర్ నెం.50-6-10 వరకు గల రోడ్డుకు “భీమిశెట్టి కోటయ్య గారి వీధి” అని పేరు పెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించినారు.

**శ్రీ మండేపూడి ఛటర్జీ, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన -- తీర్మానము నెం.78:**

118/258- నగరపాలక సంస్థ దక్షిణం వైపు గేటు వద్ద గల పార్కు నందు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహమును స్థాపించుటకు అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించినారు.

గతంలో తొలగించిన విగ్రహమును దక్షిణం వైపు వున్న పార్కులో పునః ప్రతిష్టించవలసినదిగా కోరినారు.

**ది.17-08-2022 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

119/259- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము COVID-19 Pandemic దృష్ట్యా కాంట్రాక్టర్లు / ఏజన్సీల యొక్క ఒప్పంద బాధ్యతల యందు EMD మరియు FSD లకు G.O.Rt.No.117, Dt:17-05-2022 of Finance (HR-V-TFR-A&L-EWF) Department ప్రకారము సడలింపు ఇవ్వడమైనది. అందు అమలు చేయవలసిన పద్ధతిని ఈ క్రింది విధముగా ఇవ్వడమైనది.

a) The EMD @ 1% of ECV shall be collected, as per the existing procedure, from all the participating bidders for fresh tenders.
b) The EMD @ 1% on Contract Value shall be collected, in the form of B.G / D.D from the successful bidder at the time of concluding the agreement, instead of the prevailing 2.5% of contract value.
c) After receiving the EMD mentioned in (b) above from the successful bidder, the EMD collected in (a) above will be returned to the successful bidder at the time of concluding Agreement.
d) In respect of the ongoing works/agreements, out of the EMD of 2.5% on Contract Value collected in the form of B.G/D.D at the time of agreement, 1.5% on Contract Value shall be returned in the same form as it was collected i.e., B.G/D.D to the concerned agencies/contractors.
e) During intermediate bill payments, the Further Security Deposit (FSD) shall be collected @ 2% instead of the existing 7.5% or any other specific percentage mentioned in the agreement, in form of cash on the value of work done from the agencies/contractor's running account bill, & the FSD shall not be released in exchange of B.G.s.
f) The amount of FSD accumulated to 2% on Contract Value at the end of final bill & the 1% EMD in the form of B.G/Cash/DD will be returned to the agency / contractor on the successful completion of the Defect Liability Period (DLP) / maintenance period (+) 28 day's grace period from the end of DLP/maintenance period (or) from the date of check measurement of the rectification plus 28 days of grace period in case the defect rectification is completed beyond the DLP/maintenance period.
g) The aforesaid reliefs are applicable to all the existing agreements in force & the fresh agreements concluded till 31-03-2023 and such relief would continue to apply till the closure of the contract or till 31-03-2024, whichever is earlier.

The usual procedure of collecting the EMD @ 2.5% (1+1.5%), as per G.O.No.94, I&CAD Department, dated 01-07-2003 shall be restored w.e.f. 01-04-2023 for new works i.e., works for which agreements are concluded on or after 01-04-2023.

The recovery of FSD@ 7.5% on the value of the work done or any other specific percentage mentioned in the agreement shall be restored for the works for which agreements are concluded on or after 01-04-2023.

The relief/s provided shall not be made applicable to contracts which are under dispute or wherein arbitration/court proceedings have commenced or are contemplated.

గౌరవనీయులైన మేయరు గారి ముందస్తు ఆమోదముతో Dt.17-06-2022 ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ G.O.Rt.No.117, Dt:17-05-2022 of Finance (HR-V-TFR-A&L-EWF) Department. రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.SE-129000/2019)

120/260- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి G.O.Ms.No.49, I&CAD (PW:Reforms) డిపార్ట్మెంట్, తేది.02-03-2009 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్స్ కమిటీ (BOCE) వారు తేది.03-06-2022న సమావేశమై 2022-23 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లకు వర్తించు విధముగా నిర్ణయించినారు.

పిదప ఇంజనీర్-ఇన్-చీఫ్, జల వనరుల శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/ EE-1/DEE-3,AEE(N), SoR 2022-23/Vol.1, dt.13-07-2022 ద్వారా కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్లను తయారు చేసి అన్ని రేట్లను వెబ్ సైట్ ద్వారా విడుదల చేసినారు.

కావున, పైన పేర్కొన్న చీఫ్ ఇంజనీర్స్ కమిటీ ప్రొసీడింగ్స్ ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూల్ 2022-23 రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ నందు చేపట్టు పనుల అంచనాలు తయారీ నందు వర్తింపచేయుటకు గౌరవనీయులైన మేయర్ గారి ముందస్తు ఆమోదముతో తేది.25-07-2022 తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ జలవనరుల శాఖ వారు Proceedings No.ENC/IWP&M/EE-1/DEE-3, AEE(N), SoR 2022-23/Vol.1, dt.13-07-2022. రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.CE-116959/2020)

121/261- కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/Q2-2, తేది.21-05-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21 నకు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగరపాలక సంస్థ వారి CR No.MC/2021-2022/415, Dt.15-07-2021 ద్వారా ఎంపిక చేసిన 11 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో వరుస నెం.5వ పని అయిన "VMC ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద నీటి ఫౌంటైన్‌లను అందించడం (RD 1.9)" పని నిమిత్తము రూ.122 లక్షలు కేటాయించినారు. తదుపరి ఈ పని కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా 9 సార్లు టెండర్ పిలిచినను టెండర్ నందు ఎవరు పాల్గొనలేదు.

అందువలన, మహానాడు రోడ్డు జంక్షన్, మీసాల రాజరావు బ్రిడ్జ్, సితార జంక్షన్, వారధి జంక్షన్ కూడళ్ల వద్ద ఫౌంటైన్లను ఏర్పాటు చేయవలసి వున్నందున కమిషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్థిక సంఘము 2020-21నకు (మొదటి విడత) నిధుల నుండి Proceedings 4561427/2021/Q2-2, తేది.21-05-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.5వ పనికి ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**<u>పట్టిక-I (As per sanctioned ADP)</u>**

| Sl. No. | Name of the work as per sanctioned ADP | Estimate Amount in Rs. | Remarks |
|---|---|---|---|
| 1 | Providing water Fountains at major traffic intersections at various places in VMC area (RD 1.9). | 122,00,000 | టెండర్ నందు ఎవరు పాల్గొ లేదు |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| Sl. No. | Name of the work as per Revised ADP | Estimate Amount in Rs. |
|---|---|---|
| 1 | Construction of Water Fountain at Mahanadu road junction in VMC area. | 23,20,000 |
| 2 | Construction of Water Fountain at Meesala Raja Rao bridge in VMC area. | 22,00,000 |
| 3 | Construction of Water Fountain at Sitara junction in VMC area. | 40,80,000 |
| 4 | Construction of Water Fountain at Varadhi junction in VMC area. | 36,00,000 |
| | | **122,00,000** |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.27-06-2022వ తేదీన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. తద్వారా ప్రభుత్వము వారు Proceedings Roc.No.4617740/RADP/2021/Q2-1, dt.22-07-2022 ద్వారా పరిపాలనా ఆమోదము (Revised ADP) మంజూరు చేసి యున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD-III (Parks) – 116217/2021)

122/262- కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4617740/RADP/2021/Q2-1, తేది.17-08-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21 నకు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2021-22/415, Dt.15-07-2021 ద్వారా ఎంపిక చేసి 19 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో వరుస నెం.14వ పని అయిన గంగిరెద్దుల దిబ్బ, గుణదల కొండ ప్రాంతములలో ప్రొటెక్షన్ ఫెన్సింగ్ నిర్మాణపు పని నిమిత్తము రూ.144 లక్షలు కేటాయించినారు. తదుపరి ఈ పని కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా 7 సార్లు టెండర్ పిలిచినను టెండర్ నందు ఎవరు పాల్గొనలేదు.

అందువలన, బెంజసర్కిల్ పై వంతెన క్రింద వున్న పిల్లర్లకు పచ్చదనమును ఏర్పాటు చేయవలసి వున్నందున కమిషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్థిక సంఘము 2020-21నకు (మొదటి విడత) నిధుల నుండి Proceedings No.4617740/ RADP/2021/Q2-1, తేది.17-08-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.14వ పనికి ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**పట్టిక-I (As per sanctioned ADP)**

| Sl. No. | Name of the work as per sanctioned ADP | Estimate Amount in Rs. | Remarks |
|---|---|---|---|
| 1 | Development of protection fencing & greenery at Gangireddula dibba, Gunadala hill area for Air quality improvement. | 144,00,000 | టెండర్ నందు ఎవరు పాల్గొనలేదు |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| Sl. No. | Name of the work as per Revised ADP | Estimate Amount in Rs. |
|---|---|---|
| 1 | Providing vertical garden to Benz circle flyover pillars (8 No.s) at Benz circle junction in Works Division-3 area. | 48,00,000 |
| 2 | Providing vertical garden to Benz circle flyover pillars (8 No.s) at Nirmala Convent road junction in Works Division-3 area. | 48,00,000 |
| 3 | Providing vertical garden to Benz circle flyover pillars (8 No.s) at Ramesh Hospital junction in Works Division-3 area. | 48,00,000 |
| | | **144,00,000** |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.27-06-2022వ తేదీన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. తద్వారా ప్రభుత్వము వారు Proceedings Roc.No.4617740/RADP/2021/Q2-1, dt.22-07-2022 ద్వారా పరిపాలనా ఆమోదము (Revised ADP) మంజూరు చేసి యున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD-III (Parks) – 120659/2021)

123/263- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/Q2-04, తేది.09-09-2021 ద్వారా 15వ ఆర్ధిక సంఘము 2020-21 నకు రెండవ విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగర పాలక సంస్థ వారి CR No.MC/2021-22/439, Dt.30-09-2021 ద్వారా ఎంపిక చేసి 31 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో వరుస నెం.23వ పని అయిన "ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద వివిధ ప్రదేశాలలో నీటి ఫౌంటైన్‌లను ఏర్పాటు చేయుట" పని నిమిత్తము రూ.170 లక్షలు కేటాయించినారు. తదుపరి ఈ పని కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా 6 సార్లు టెండర్ పిలిచినను టెండర్ నందు ఎవరు పాల్గొనలేదు.

అందుపై, బెంజసర్కిల్ పై వంతెన క్రింద వున్న పిల్లర్ల మధ్యలో ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద ఫౌంటైన్లు ఏర్పాటు చేయవలసి వున్నందున కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్ధిక సంఘము 2020-21నకు (రెండవ విడత) నిధుల నుండి Proceedings No.4561427/2021/Q2-04, తేది.09-09-2021 కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.23వ పనికి

బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**పట్టిక-I (As per sanctioned ADP)**

| Sl. No. | Name of the work as per sanctioned ADP | Estimate Amount in Rs. | Remarks |
|---|---|---|---|
| 1 | Providing water Fountains at Major office (traffic) intersections at various places (Benz Circle) in VMC area (RD 1.9). | 170,00,000 | టెండర్ నందు ఎవరు పాల్గొన లేదు |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| Sl. No. | Name of the work as per Revised ADP | Estimate Amount in Rs. |
|---|---|---|
| 1 | Providing water Fountains at Major office (traffic) intersections at various places at Benz Circle new flyover in between P18 to P19 & P20 to P21 in VMC area (RD 1.9) | 43,30,000 |
| 2 | Providing water Fountains at Major office (traffic) intersections at various places at Benz Circle new fly over in between P8 to P9, P10 to P11 & P47 to PA2 in VMC area (RD 1.9) | 45,10,000 |
| 3 | Providing water Fountains at Major office (traffic) intersections at various places at Benz circle old fly over in between P18 to P19, P20 to P21 & P45 to P46 in VMC area (RD 1.9) | 33,30,000 |
| 4 | Providing water Fountains at Major office (traffic) intersections at various places at Benz circle old fly over in between P47 to P48 & old fly over in between P8 to P9, P10 to P11 & at Skew bridge in junction in VMC area (RD 1.9) | 48,30,000 |
| | | **170,00,000** |

పైన తెలిపిన పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు ది.27-06-2022వ తేదీన కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారు ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు. తద్వారా ప్రభుత్వము వారు Proceedings Roc.No.4617740/RADP/2021/Q2-1, dt.22-07-2022 ద్వారా పరిపాలనా ఆమోదము (Revised ADP) మంజూరు చేసి యున్నారు. కావున కౌన్సిల్ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-102816/2022)

124/264- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/GTS/Q2-1, తేది.21-06-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21నకు మొదటి & రెండవ విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగరపాలక సంస్థ వారి CR No.MC/2021-22/410, Dt.15-07-2021 ద్వారా ఎంపిక చేసిన 4 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనుల నిమిత్తము రూ.1540.60 లక్షలు కేటాయించినారు. తదుపరి ఆ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ద్వారా టెండర్ పిలిచినారు.

సదరు టెండరు ప్రక్రియ నందు పట్టిక-I నందు పేర్కొనబడిన 1,2,3 మరియు 4 పనులకుగాను M/s.ECO Garb, తమిళనాడు వారు అర్హత పొందియున్నారు. కానీ సదరు సంస్థ వారు 4వ పని అయిన ఆటోనగర్ చెత్త తరలింపు కేంద్రమునకు సంబంధించిన పని మాత్రమే మొదలుపెట్టినారు. మిగిలిన 1, 2 మరియు 3వ పనులను మొదలుపెట్టలేదు. దీని నిమిత్తమై అనేక పర్యాయములు సంస్థ వారితో సంప్రదింపులు జరిపినను ప్రయోజనము లేకపోవడము వలన పట్టిక-I నందు పేర్కొనబడిన 1,2,3 టెండర్లు రద్దు పరచడమైనది.

ప్రస్తుతము సర్కిల్-III ప్రాంతము నందు మాత్రమే చెత్త తరలింపు కేంద్రము పని జరుగుచున్నది. ఇందుమూలముగా క్యాన్సిల్ చేసిన పనులను రీవైజ్ మరియు రికాస్ట్ చేసి సర్కిల్-I మరియు సర్కిల్-II ప్రాంతముల నందు విజయవాడ నగరపాలక సంస్థలో చెత్త నిర్వహణ మరింత సమర్ధవంతముగా జరుగుటకు అంచనాలను తయారు చేయుట జరిగినది.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థలో చెత్త నిర్వహణ మరింత సమర్ధవంతముగా చేయుటకుగాను కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆదేశములను అనుసరించి 15వ ఆర్థిక సంఘము 2020-21నకు (మొదటి & రెండవ విడత) నిధుల నుండి Proceedings No.4561427/2021/GTS/Q2-1, తేది.21-06-2021న కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల నందు మంజూరు కాబడిన వరుస నెం.1,2 మరియు 3వ పనులకు బదులుగా ఈ దిగువ తెలిపిన విధముగా రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరవలసియున్నది.

**<u>పట్టిక-I (As per sanctioned ADP)</u>**

| S.No | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Garbage transfer Station at Ramalingeswarnagar with GI sheet Roof for 2 Static Compactors With Tipcart Loading mechanism and Container Change over System with 7 Nos. of 20 Cubic Meters Containers and 2 Nos. of Hook Loader Vehicles. | 634.30 |
| 2 | Construction of Garbage transfer Station at HB Colony, Bhavanipuram with GI Sheet Roof for 5 Portable Compactors with Tip Cart Loading Mechanism and 2 Nos. of Hook Loader Vehicles. | 352.20 |
| 3 | Construction of Garbage transfer Station at Jakkampudi with GI Sheet Roof for 4 Portable Compactors with Tip Cart Loading Mechanism and 1 No. of Hook Loader Vehicles. | 245.00 |
| 4 | Construction of RCC flooring at Autonagar garbage transfer station for 5 Portable Compactors with Tip Cart Loading Mechanism and 2 Nos. of Hook Loader Vehicles. | 309.10 |
| | **TOTAL** | **1,540.60** |

**పట్టిక-II (Revised ADP Proposals)**

| S.No. | Description | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | i) Mechanisation of Singh Nagar Garbage Transfer Station by 2 Static Compactors with Tipcart Mechanism and Container Change over System with 7 Nos. of 20 Cubic Meters Containers and 3 Nos. of Hook Loaders in Circle-II area. | 650.00 |
| | ii) Providing CC Road on existing damaged BT Road at Ajith Singh Nagar transfer Station in Circle-II area. | 49.00 |
| | iii) Providing GI profile sheet Roof for Mechanisation of Singh Nagar Garbage Transfer station in Circle - II area. | 115.00 |
| | **Sub Total - 1** | **814.00** |
| 2 | i) Supply, delivery installation, commissioning 6 Portable Compactors with Tipcart Mechanism and 2 Nos. of Hook Loaders in circle 1 area. | 318.80 |
| | ii) Construction of Garbage Transfer Station in Circle-I area with GI profile sheet Roof. | 98.70 |
| | **Sub Total - 2** | **417.50** |
| | **Total** | **1231.50** |

కావున విజయవాడ నగరంలో 15వ ఆర్థిక సంఘ నిధులలో మంజూరు చేయబడిన రూ.1540.60 లక్షలలో ప్రస్తుతము సర్కిల్-III ప్రాంతము నందు జరుగుచున్న చెత్త తరలింపు కేంద్రము పని రూ.309.10 లక్షలతో కొనసాగించుటకు మరియు మిగిలిన సొమ్ము సర్కిల్-I, సర్కిల్-II ప్రాంతముల నందు చెత్త తరలింపు కేంద్రముల నిర్మాణము మరియు అభివృద్ధి పరచడము కొరకు తయారు చేయబడిన రివైజ్డ్ అంచనాలు రూ.1231.50 లక్షల పనులకు గాను రివైజ్డ్ ADP మంజూరు కొరకు కమిటీ వారి ద్వారా ప్రభుత్వము వారిని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.వి1-108657/2021)

125/265- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఎజ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు బుడమేరు లోకి చెత్త చేరకుండా చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ కు అడ్డంగా మెకానికల్ ఎస్కలేటర్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని తెలిపినారు.

ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల మేరకు ఉన్నతాధికారులతో కలిసి సైట్ ని పరిశీలించి, ప్రస్తుతం ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ ను కొలతలు వేసి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చనుమోలు వెంకట రావు ఫ్లై-ఓవర్ లో మెకానికల్ ఎస్కలేటర్ స్క్రీన్ తయారీ, సరఫరా, డెలివరీ మరియు ఏర్పాటుకు స్థానిక ధరల (Quotation sales) ఆధారంగా ఈ క్రింది నిబంధనలతో అంచనా తయారు చేయడమైనది:

A) ఎస్కలేటర్ డబుల్ కన్వేయర్ బెల్ట్ బాడీ 28 అడుగుల పొడవు 3-1/2 మీటర్ల వెడల్పు మరియు 2-1/2 అడుగుల ఎత్తు 6/4 అంగుళాల చతురస్రాకార SS.

B) 5 Mtrs పొడవు 0.9 Mtrs వెడల్పు 0.45 Mtrs ఎత్తు 6 mm చెక్డ్ ప్లేట్ తో లిఫ్టింగ్ ప్లాట్ ఫారమ్ మొదలైనవి.

C) ఎస్కలేటర్ బాడీ రోలర్ లు 12” డయా 40” పొడవు – 1.25 మీ మరియు 1 మీటర్ పొడవు రోలర్ లు మరియు రెండు వైపులా 300 మి.మీ డయా రన్నింగ్ షాఫ్ట్ లు బేరింగ్ బ్రాకెట్ లు.

D) ఎస్కలేటర్ బాడీ రోలర్ లు 1.25 మీ మరియు 1 మీటరు పొడవు రోలర్ లు మరియు బేరింగ్ బ్రాకెట్ లతో రెండు వైపులా 150 నిమిషాల డయా రన్నింగ్ షాఫ్ట్.

E) 4 ప్లే కన్వేయర్ బెల్ట్ 12 mm మందం 1.25 మీటర్లు మరియు 1 మీటర్ వెడల్పు, 450 సంఖ్యల పళ్ళు సెట్-3 నెం.లు, 1050 నెం.లు, బోల్టులు 5/8x3" బోల్టులు, నట్స్ మరియు వాచర్ లు.

F) ఎస్కలేటర్ మెషిన్ 105 అడుగుల పొడవు, 4" వెడల్పు, 7" ఎత్తు 1 mm పాలిష్ షీట్.

పై నిబంధనల ప్రకారము ప్రకారం "**Manufacture, supply, delivery and erection of Mechanical escalator Screen across at fall drain at Chanumolu Venkatarao Fly over in Vijayawada Municipal Corporation"** పనిని మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.56,50,000/- (అక్షరాలా యాభై ఆరు లక్షల యాభై వేలు మాత్రమే) GST @ 12%, QC@1.99%, QC పై GST@18% మరియు NAC@0.1% తో అన్ని పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.E3-113965/2022)

126/266- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/Q2-2, తేది.21-05-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21నకు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగరపాలక సంస్థ వారి C.R.No.MC/2021-2022/266, dt.17-04-2021 ద్వారా ఎంపిక చేసిన 11 పనులకు పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో వరుస నెం.4వ పని అయిన "ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్ 15 నెం. సెన్సార్లతో సేకరణ (Procurement of Air Quality Monitoring system with Sensors 15 Nos. (C.B.1))" పని నిమిత్తము రూ.500.00 లక్షలు కేటాయించినారు. తరుపరి ఈ పని కొరకు టెండరు / కొటేషన్స్ పిలవగా సరియగు పొంతన లేని వివిధ టెక్నికల్ స్పెసిఫికేషన్స్ తో 4 కంపెనీలు పాల్గొనగా APPCB డిపార్టుమెంటు వారిని CPCB టెక్నికల్ ఎక్స్పర్ట్స్ తో సంప్రదించి తగు సూచనలు మరియు సరియగు టెక్నికల్ స్పెసిఫికేషన్స్ ఇవ్వవలసినదిగా కోరియున్నాము.

పై విషయము ననుసరించి APPCB వారు Air Quality Monitoring system with Sensors Technology, CPCB మరియు MoEF & CC (GoI) వారి గైడ్ లైన్స్ మరియు UPESA నిబంధన ప్రకారము Air Quality Sensors లోబడి లేవనియూ మరియు APPCB వారు Continuous Ambient Air Quality Monitoring stations (CAAQMS) ను ఏర్పాటు చేయవలసినదిగా సూచన చేసియున్నారు.

CAAQMS ఏర్పాటు చేయుటలో APPCB వారు తగు అనుభవము కలిగి యున్నారు కావున ది.10-03-2022న APPCB వారిని పైన కేటాయించిన 15వ ఆర్థిక నిధుల నుండి ఖర్చు పెట్టుటకు Sensor based technology బదులుగా CAAQMS ఏర్పాటు చేయుటకు కోరియున్నాము.

పైన కోరిన విషయము ననుసరించి APPCB వారు సదరు పనిని చేపట్టుటకు ఈ క్రింది విధముగా రివైజ్డు ప్రపోజల్స్ లేఖ నెం.APPCB-12029/1/2021-SS-CL-APPCB02, ది.02-04-2022 ద్వారా రూ.4.50 కోట్లతో సమర్పించియున్నారు.

**రూ. కోట్లలో**

<table>
<tr><th rowspan="2">S. No.</th><th colspan="2">VMC</th><th colspan="2">APPCB</th></tr>
<tr><th>Proposal</th><th>Amount</th><th>Proposal</th><th>Amount</th></tr>
<tr><td>1</td><td rowspan="3">Procurement of CAAQMS stations in place of 15 Nos. of Air Quality Monitoring Systems (IMB) with Sensors.</td><td rowspan="3">5.00</td><td>Meeting of the capital cost towards procurement of 3 CAAQ Stations under NCAP, which was under installation in Vijayawada.</td><td>3.00</td></tr>
<tr><td>2</td><td>Meeting of the 50% capital cost towards procurement of one CAAQM station under “Setting up of the CAAQM station in Million-plus cities &State capitals” which is under installation in Vijayawada.</td><td>0.50</td></tr>
<tr><td>3</td><td>Additional one CAAQM station to install in the Urban Agglomeration of Vijayawada.</td><td>1.00</td></tr>
<tr><td colspan="2">Total</td><td>5.00</td><td>----</td><td>4.50</td></tr>
</table>

15వ ఆర్థిక సంఘు Air Quality నిధుల నుండి CDMA గారి ADP ప్రొసీడింగ్స్ నెం.4561427/2021/Q2-2, Dt.21-05-2021 మరియు కౌన్సిల్ C.R No.MC/2021-2022/266, Dt.17-04-2021 ద్వారా మంజూరు కాబడిన రూ.5.00 కోట్ల నిధులకు ఈ క్రింది విధముగా రివైజ్డు ప్రపోజల్స్ కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Crores | Executed by |
|---|---|---|---|
| 1 | Meeting of the capital cost towards procurement of 3 CAAQ Stations under NCAP, which was under installation in Vijayawada. | 3.00 | APPCB |
| 2 | Meeting of the 50% capital cost towards procurement of one CAAQM station under “Setting up of the CAAQM station in Million-plus cities & State capitals” which is under installation in Vijayawada. | 0.50 | APPCB |
| 3 | Additional one CAAQM station to install in the Urban Agglomeration of Vijayawada. | 1.00 | APPCB |
| | **Sub-Total** | **4.50** | |
| 4 | Development of Greenery and Beautification under Benz Circle Fly-Over. | **0.50** | VMC |
| | **Grand Total** | **5.00** | |

కావున పైన తెలిపిన పనులకు కౌన్సిల్ ఆమోదము కొరకు మరియు రివైజ్డ్ ADP మంజూరు కొరకు కౌన్సిల్ వారి ద్వారా CDMA వారిని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.CE-101682/2021)

127/267- కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ పరిపాలన విభాగము వారి ఉత్తర్వుల సంఖ్య 4561427/2021/Q2-2, తేది.21-05-2021 ద్వారా 15వ ఆర్థిక సంఘము 2020-21నకు మొదటి విడతగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి మంజూరు చేసిన నిధులలో విజయవాడ నగరపాలక సంస్థ వారి C.R.No.MC/2021-2022/266, dt.17-04-2021 ద్వారా ఎంపిక చేసిన 11 పనులకు

పరిపాలన మంజూరు ఇచ్చినారు. ఆ పనులలో వరుస నెం.3వ పని అయిన “Electrical Mobility with Battery charging cum Swapping stations for 3 wheelers at 3 locations (VE 6.7)” పని నిమిత్తము రూ.120.00 లక్షలు కేటాయించినారు. తరుపరి ఈ పని కొరకు NREDCAP వారు టెండర్లు పిలవగా M/s.C&G EV Infra solutions, Nellore వారికి టెండరు కేటాయించగా సదరు కంపెనీ వారు పనిని చేపట్టని కారణం చేత టెండరు రద్దు చేయుట జరిగినది.

పై విషయము ననుసరించి, NREDCAP వారు సదరు పనిని చేపట్టుటకు ఈ క్రింది విధముగా రివైజ్డు ప్రపోజల్స్ లేఖ నెం.NREDCAP/EV/H&MD/17-106/2021-22, ది:05-08-2022 ద్వారా రూ.1.20 కోట్లతో సమర్పించియున్నారు.

**రూ. కోట్లలో**

| S. No. | VMC | | NREDCAP | |
|---|---|---|---|---|
| | **Sanctioned Work** | **Amount** | **New Proposal** | **Amount** |
| 1 | Electrical Mobility with Battery charging cum Swapping stations for 3 wheelers at 3 locations (VE 6.7) | 1.20 | Installation EV charging infrastructure for 2-wheelers, 3-wheelers, and 4-wheelers. | 1.20 |
| **Total** | | **1.20** | | **1.20** |

కావున పైన తెలిపిన పనికి కౌన్సిల్ ఆమోదము కొరకు మరియు రివైజ్డ్ ADP మంజూరు కొరకు కౌన్సిల్ వారి ద్వారా CDMA వారిని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.CE-101682/2021-3)

128/268- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ 16th డివిజన్ లో, Go.Rt.No.487, HM & FW (D1) శాఖ, Annexure-C Sl.No.05 - 215 row 6th column ప్రకారం కొత్త UPHC భవనము నిర్మాణము కొరకు Rs.80.00 లక్షలు మంజూరు కాబడినవి. డాక్టర్ వై.ఎస్.ఆర్ అర్బన్ క్లినిక్ భవన నిర్మాణము కొరకు పటమట, RS.No.139 లోని సుమారు 578.03 Sq.Yards, ఇరిగేషన్ శాఖ వారి స్థలమును జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, కృష్ణా వారు ప్రొసీడింగ్ ఫైల్ నెం.E6/776/2021 లో పేర్కొనట్లుగా డాక్టర్ వై.ఎస్.ఆర్ అర్బన్ క్లినిక్ నిర్మాణము చేపట్టుటకు ఇరిగేషన్ స్థలమును అప్పగించాలని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు మరియు జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ కృష్ణా వారు ఉత్తర్వుల మేరకు ది.10.12.2021న టౌన్ ప్లానింగ్ విభాగానికి వ్రాసిన యు.ఓ.నోట్ లో వి.ఎమ్.సి యొక్క అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు టౌన్ సర్వేయర్ ఆ స్థలాన్ని పరిశీలించి, డాక్టర్ వై.ఎస్.ఆర్ అర్బన్ క్లినిక్ నిర్మాణానికి సరిహద్దులను గుర్తించమని కోరడమైనది. తదుపరి సర్వేయరు వారు ది.17/01/2022న సదరు స్థలము నందు మార్కింగ్ చేయుట జరిగినది సదరు పని . “Construction of New Urban Primary Health Center at Ramalingeswara Nagar-06 in 16th Division (Health, Medical, Family, Welfare (DI Department Grant)) ECV AMOUNT at Rs.72,64,171.85 (Rupees Seventy Two Lakhs Sixty Four Thousand One Hundred Seventy One and paisa Eighty Five)" ఈ ఫాంమెంట్ ప్లాట్‌ప్రొక్యూర్-టెండరు ద్వారా కాంట్రాక్టరు శ్రీ కె.కోటిరెడ్డి నకు వర్క్ ఆర్డర్ ఇచ్చుట జరిగినది సదరు .కాంట్రాక్టర్ అగ్రిమెంట్ నెం.SE VMC No.77/2021-22, Dt.23-02-2022 అగ్రిమెంట్ చేసుకొని పనిని మొదలు పెట్టి ఫౌండేషన్, ప్లింత్ బీమ్స్, కాలమ్స్ అండ్ బ్రిక్ వర్క్ నుండి లింటెల్ లెవెల్ వరకు పనిని పూర్తి చేసి ఉన్నారు .ఆ సమయమున పనిని ఆపమని కోరుచు

శ్రీ కనకదుర్గ ఇరిగేషన్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ వారు హైకోర్టులో రిట్ పిటిషన్ నెం.6150/2022, Dt.23-03-2022ను అనుసరించి హైకోర్టు వారు Status Quo ఇచ్చియున్నారు. అప్పటినుండి హైకోర్టు ఆదేశాల మేరకు పనులు నిలిపివేయుట జరిగినది మరియు శ్రీ కనకదుర్గ ఇరిగేషన్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ వారు హెచ్చరిక నోటీసు బోర్డును సదరు స్థలము నందు ఏర్పాటు చేయటమైనది.

తదుపరి ఇరిగేషన్ అధికారుల వారు కూడా, వరద రక్షణ ఏర్పాట్లు మరియు కృష్ణానదిలో భారీ వరదల సమయంలో సహాయక కార్యక్రమముల కొరకు ఇసుక బస్తాలు నిల్వ చేసుకునే వాళ్లమని తెలియపరుచుచు నోటిసును సదరు పిల్లరుకు అంటించటమైనది.

